విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ బోధన్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్ తదితరులు

షకీల్ ఓడినా.. ప్రజల మధ్యే ఉంటారు..

■ బోధన్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు

బోధన్, డిసెంబర్ 4: 'రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన బీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ అభ్యర్థి మహ్మద్ షకీల్.. దురదృష్టవశాత్తు ఓడిపోయినప్పటికీ.. ఆయన ఎప్పటికీ ప్రజల మధ్యనే ఉంటారని బీఆర్ఎస్ పట్టణ నాయకులు అన్నారు. పట్టణంలోని షకీల్ నివాసంలో సోమవారం విలేకరులతో బోధన్ ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల రవీందర్‌యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, నాయకులు తోకల గంగారెడ్డి, పూజారి లింగం, నక్క లింగారెడ్డి, కె.శంకర్‌గౌడ్, రవిశంకర్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ దూప్‌సింగ్ తదితరులు మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓటమికి కుంగిపోవాల్సిన అవసరం లేదన్నారు. తమ పార్టీ ఓడిపోయినప్పటికీ, తాము ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతామని స్పష్టం చేశారు

నేడు వర్ని మండల సర్వసభ్య సమావేశం

వర్ని, డిసెంబర్ 4 : మండల సర్వసభ్య సమావేశాన్ని నేడు (మంగళవారం) నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బషీరుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మేక శ్రీలక్ష్మీ వీర్రాజు అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు, సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

చందూర్ మోటాటిరెడ్డి సంక్షేమ సంఘ కార్యవర్గం ఎన్నిక

చందూర్, డిసెంబర్ 4 : మండలకేంద్రంలో మోటాటిరెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శేషుగారి శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొత్తోళ్ల సాయారెడ్డి, కార్యదర్శి కొన్నెల రాంరెడ్డి, కోశాధికారిగా అర్కల శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు కారుగం శ్రీనివాస్ రెడ్డి, మాదారపు రాజారెడ్డి, ఆర్ల శంకర్ రెడ్డి, కల్లూరి జలంధర్ రెడ్డి, అచ్చన్నగారి గోపాల్‌రెడ్డి, అంబెపు సాయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయదారులు విద్యుత్ బకాయిలు చెల్లించాలి

చందూర్, డిసెంబర్ 4 : మండలంలోని వ్యవసాయదారులు తమ విద్యుత్ మోటర్ల బకాయిలను డిసెంబర్‌లో చెల్లించాలని ఏఈ మిథున్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాదికోసారి బిల్లులు చెల్లించి, విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

నేడు బోధన్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

■ హాజరుకానున్న ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యే షకీల్

బోధన్, డిసెంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో బోధన్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాన్ని నేడు (మంగళవారం) బోధన్‌లో నిర్వహించనున్నారు. ఎన్నికల ఫలితాలను విశ్లేషించడంతోపాటు కార్యకర్తలంతా ఒకే వేదికపై కలిసేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. పట్టణంలోని అప్నా ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ఈ సమావేశం నిర్వహిస్తారని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యే షకీల్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

'ప్రజల వెంటే ఉంటాం'

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజేశ్వర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పు శిరోధార్యమని పేర్కొన్నారు. ఓటమితో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందవద్దని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు.

నేటి నుంచి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఆలయంలోని సీతారామ లక్ష్మణ విగ్రహాలు

ధర్పల్లి, డిసెంబర్ 4 : మండలంలోని గోవింద్‌పల్లి గ్రామ పరిధిలో ఉన్న లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలను నేటి (మంగళవారం) నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించనున్నట్లు గ్రామ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. 5న గోమాత ఆరాధన, ధ్వజారోహణ, మూలవిరాట్‌కు అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, 6న నవగ్రహ పూజలు, ఆవాహిత సర్వ దేవతా మంత్రహోమాలు, తీర్థప్రసాదాల వితరణ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 7న అవాహిత మండప దేవతా ఆరాధన, నవగ్రహాలకు అభిషేకం, 8న సుదర్శన అవాహనం, లక్ష్మీ అవాహనం, కుంకుమార్చన, 9న ప్రత్యేక పూజలతో పాటు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం, పూర్ణాహుతి, డోలారోహణం, పల్లకీసేవ, తీర్థప్రసాదాల వితరణ ఉంటుందని వివరించారు. ఐదు రోజులు భక్తులకు అన్నదానం చేస్తామని పేర్కొన్నారు. మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

సోషల్ ఆడిట్‌పై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో గోపీబాబు

డిచ్‌పల్లి, డిసెంబర్ 4 : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గోపీబాబు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులకు ఉపాధిహామీ సిబ్బందికి సంబంధించిన సోషల్ ఆడిట్‌పై, నర్సరీలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విజిలెన్స్ అధికారి నారాయణ, అంబుడ్స్‌మెన్ పర్సన్ శ్రీనివాస్ ఆయా అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, ఏపీవో సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ విజయోత్సవ ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి

ఆర్మూర్ టౌన్,డిసెంబర్ 4: ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డి సోమవారం పార్టీ కార్యకర్తలతో కలిసి పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను గెలిపించిన ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయనను అభిమానులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, ద్యాగ ఉదయ్, కలిగోట గంగాధర్, దోండి ప్రకాశ్, మిరియాల్‌కర్ కిరణ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist.Nizamabad** agreed to accord Loan to **Borrower: Sriramoji Maruthi** S/o. Sudharshan, Age 52 Yrs, Occ:Business, R/o. H.No.1-15-5/1, Perkit, Armoor town of Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

All that the RCC Roofed residential House bearing No.1-15/5/1(Assessment No. 1126202487) constructed in Layout Plot No.32 in Sy. No.452/1, 452/2, 453/1 & 453/2 in G.P.L.P.No.10/86 Dtd.30.10.1986 admeasuring total site area of Plot 55'-0" x 40'-0"=2200 Sq.fts or equal to 244.44 Sq.Yds or 204.96 Sq.Mtrs out of which RCC Roofed G.F. Plinth area 1168.5 Sq.fts, F.F. Plinth area 1168.58 Sq.fts situated at Perkit Village, Armoor Mandal, Nizamabad Dist (Now merged in Municipality, Armoor) Regn.Sub Dist. Armoor and Regn.Dist. Nizamabad (Subject matter to the Regd.Sale Deed Doct No.3260/2009 Dtd.18.11.2009)

Bounded as below : North: Plot No.31, **South:** Plot No.33, **East:** 30'-0" wide road, **West:** Plot No.43

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell: 98480 94409.

పోచారం గెలుపునకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

కోటగిరి, డిసెంబర్ 4 : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. పోచారం శ్రీనివాసరెడ్డి గెలుపునకు కృషి చేసిన మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ఓటర్లకు కోటగిరి ఎంపీపీ వల్లెపల్లి సునీతాశ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు శంకర్‌పటేల్, మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సిరాజ్, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ హమీద్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కొల్లూర్ కిశోర్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మంచి పనులు చేసే వారి వెంట ప్రజలు ఎల్లప్పుడూ ఉంటారని, ఈ విజయం ప్రజలందరిదని వారు తెలిపారు.

ప్రజా సేవకుడిగా పనిచేస్తా..

■ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

ఖిలీల్‌వాడి, డిసెంబర్ 4 : అర్బన్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకుడిగా పని చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లాకేంద్రంలోని ప్రగతినగర్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. పేదల సొంతింటి కలను నెరవేరుస్తానన్నారు. ప్రతి ఆరు నెలలకొకసారి యువత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా జాబ్ మేళా చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి న్యాలం రాజు, ఎర్రం సుధీర్, రోషన్, మధు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist.Nizamabad** agreed to accord Loan to **Borrower: Rajitha Dhouda** W/o. Bakkuri Pragathi Kumar, Age 37 Yrs, Occ:Business, R/o. H.No.3-6/8, Shetpalle Village, Morthad Mandal, Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

All that the Open Plot No.14 in Sy No.565/ఱూ/1, 567, 567/1, 568, 570, 570/అ, 570/ఆ, 570/ఇ, 565/అ, 565/ఆ, 565/ఇ, 565/ఉ, 565/ఊ, 565/ఋ, 565/ఱూ/2, 569/అ admeasuring total area 40'x60'=2000.00 Sq.fts equivalent to 222.22 Sq.Yds equivalent to 185.80 Sq.Mtrs situated at Chincholi (B) Village, Sarangapur Mandal, Nirmal District, within the limits of Gram Panchyat Chincholi (B) under the jurisidiction of Regn.Sub Dist. Nirmal and Regn. Dist Adilabad (Subject matter to the Regd.Sale deed Doct.No.357/2023 Dtd. 23.01.2023 SRO Nirmal)

Bounded as below (As per Regd. Document): North: 33'-0" wide road, **South:** Plot No.19, **East:** Plot No.13, **West:** Plot No.15

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell: 98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist.Nizamabad** agreed to accord Loan to **Borrower: Syed Riyaz Ali** S/o. Saheb Ali, Occ:Business, R/o. H.No.13-114/1A, Khazipura, Balkonda Village and Mandal, Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. of **Shaik Rafath Begum**. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

All that the Existing RCC Roofed Residential building bearing G.P.No.13-114/3 (G.P. Assessment No.2299) admeasuring total site area 1419.93 Sq.fts or 157.77 Sq.Yds or 131.91 Sq.Mtrs and RCC Roofed Built up area 816.00 Sq.Fts situated at Balkonda Village and Mandal, Nizamabad District, within the limits of Gram Panchyat Balkonda, under the Jurisdiction of Regn.Sub Dist. Armoor and Regn.Dist Nizamabad (Subject matter to the Regd.Sale Deed Doct No.1890/2023 Dt.21.03.2023 SRO Armoor)

Bounded as below : North: House of Kamroddin, **South:** Internal Way and Road, Combined way & House of Saber Ali, **East:** Own Open Place, **West:** House of others.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell: 98480 94409.

బోధన్‌లోని శ్రీ చక్రేశ్వరాలయంలో అన్నపూజ చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో అన్నపూజ

బోధన్/ నవీపేట/ ఆర్మూర్ టౌన్, డిసెంబర్ 4 : కార్తిక మాస సోమవారం పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో భక్తులు అన్నపూజ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని శివుడికి అభిషేకాలు, పూజలు చేశారు. మహిళలు కార్తిక దీపాలను ఆలయ ఆవరణలో వెలిగించారు. అన్నపూజ అనంతరం భక్తులకు పొరుగున మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి కిశోర్ దేవేందర్ చిదురవార్ అన్నదానం చేశారు. ఆలయం ప్రధాన అర్చకుడు గణేశ్ శర్మ, అర్చకులు మహేశ్ పాఠక్, శివకుమార్ ఆధ్వర్యంలో పూజలు కొనసాగాయి. కార్యక్రమాన్ని బోధన్ శివాలయం చైర్మన్ బీర్కూర్ బుజ్జి, లక్ష్మణ్ పటేల్, ఎంఎల్ బాబు పర్యవేక్షించారు.

నవీపేట మండలంలోని జన్నెపల్లిలో ఉన్న పురాతన శివాయంలో భక్తులు కార్తిక మాస సోమవారం సందర్భంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. పురోహితుడు సురేశ్ ఆధ్వర్యంలో పూజలు కొనసాగాయి. మహిళలు తెల్లవారుజామునే ఆలయానికి చేరుకొని దీపాలు వెలిగించారు. ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు. ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం కార్యక్రమాలు కొనసాగాయి.